క్లుప్తంగా

విగ్రహం ఆవిష్కరణ

నార్కట్‌పల్లి : మండల కేంద్రం సమీపంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయం ఈశాన్య భాగంలో నూతనంగా దర్శన మూర్తి విగ్రహాన్ని గురువారం ప్రతిష్ఠాపించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం ఆలయంలో అయ్యప్ప మాలధారులకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోసపాటి ప్రసాద్, దోసపాటి విష్ణుమూర్తి, ఐతరాజు రమేష్, కొప్పు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

గడువు పొడిగింపు

కనగల్ : పదో తరగతి పూర్తి చేయని విద్యార్థులకు, మధ్యలో బడి మానేసినవారికి పదో తరగతితో ప్రవేశాలకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఈ నెల 12వ తారీకు వరకు గడువు పొడిగించినట్లు కనగల్ ఉన్నత పాఠశాల సెంటర్ కో ఆర్డినేటర్ విద్యాభార్గవి, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఆరూరి జానయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు పాఠశాలలో సంప్రదించాలన్నారు.

మంత్రి ఆర్థికసాయం

నార్కట్‌పల్లి : మండలంలోని బి వెల్లంల గ్రామానికి చెందిన నిరుపేద చింతకింద అనిల్ ఇటీవల మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. స్పందించిన మంత్రి.. బాధిత కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ద్వారా అందజేశారు.

జ్ఞానేశ్వర్‌కు డాక్టరేట్



నల్లగొండ: పట్టణానికి చెందిన ప్రముఖ కవి దాసోజు జ్ఞానేశ్వర్‌కు ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు సాహిత్య విభాగంలో గురువారం డాక్టరేట్ ప్రకటించింది. జ్ఞానేశ్వర్ ఉస్మానియా విశ్వ విద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎస్.రఘు పర్యవేక్షణలో 'ఆచార్య కోవెల సుప్రసన్న కవిత్వం- పరిశీలన' అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ అందుకోనున్నారు. జ్ఞానేశ్వర్ నల్లగొండ మండలం పెద్ద సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.

ఆలయ కమిటీ నియామకం

నకిరేకల్ : పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయ నూతన పాలకవర్గాన్ని దేవాదాయ శాఖ నియమించిందని దేవాదాయ శాఖ నల్లగొండ ఇన్‌స్పెక్టర్ సుమతి, ఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. చైర్మన్‌గా గుండా వెంకటయ్య, ధర్మకర్తలుగా కైరంకొండ వెంకటేశ్వర్లు, బొబ్బలి శేఖర్‌రెడ్డి, కాసర్ల లక్ష్మీ, కూరెళ్ల ముత్తయ్య నియమితులయ్యారని పేర్కొన్నారు.

మంత్రికి వినతి

నార్కట్‌పల్లి: మండల కేంద్రం నుంచి మాండ్ర గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా కంకర తేలడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య వినతిపత్రం అందజేశారు. మంత్రి త్వరలో నిధులు మంజూరు చేస్తానన్నారని సత్తయ్య వివరించారు.

ఉచిత పశువైద్య శిబిరం

నార్కట్‌పల్లి : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గోపాలమిత్ర డీఎల్‌డీఏ ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. డీఎల్‌డీఏ ఈఓ రాజశేఖర్, డాక్టర్ రవినాయక్, వీఎల్ఓ యాదయ్య, అనిత, గోపాలమిత్ర సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల పరిశీలన

నకిరేకల్ : పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను గురువారం తహసీల్దార్ జమురుద్దీన్ సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ మేకల నాగయ్య ఉన్నారు.

మదర్ థెరిసా హోమ్‌లో అన్నదానం

నల్లగొండ టౌన్: పెరిక గోపాల్, రాజారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని మదర్ థెరిసా హోమ్‌లో గురువారం వృద్ధులకు పెరిక గోపాల్ (యువాన్) హన్సిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ పెరిక కరంజయ రాజ్, పెరిక రాజు పాల్గొన్నారు.

వసతుల కల్పనలో విఫలం

కేతేపల్లి: గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్వీ గురుకుల బాట నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కదారి స్వామి యాదవ్ అన్నారు. మండల పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను బీఆర్‌ఎస్వీ నాయకులు గురువారం సందర్శించారు. అనంతరం స్వామి యాదవ్ మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

బీఆర్‌ఎస్ నాయకుల అరెస్ట్

నల్లగొండ టూటౌన్ : పట్టణ సమీపంలోని ఎస్ఎల్‌బీసీ మెడికల్ కాలేజీ వద్ద మాజీ సీఎం కేసీఆర్‌కు చిత్రపటానికి పాలాభిషేకం చేయడానికి వెళ్లిన బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మారగోని గణేశ్, కంకణాల వెంకట్‌రెడ్డి ఉన్నారు.

'పుష్ప' హంగామా





పుష్ప-2 చిత్రం విడుదల సందర్భంగా నల్లగొండ పట్టణంలోని సినిమా థియేటర్లలో తెల్లవారుజామున బెనిఫిట్ షోలు ప్రదర్శించారు. సినిమా చూడదానికి అల్లు అర్జున్ అభిమానులు ఎగబడ్డారు. అభిమానుల సందడితో థియేటర్లు మారుమోగాయి. సినిమా థియేటర్ల ఎదుట భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు.

ఆక్రమణల తొలగింపు



సీఎం రేవంత్‌ రెడ్డి పర్యటన సందర్భంగా నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో దుకాణాల ఎదుట ఆక్రమణలను గురువారం మున్సిపాలిటీ సిబ్బంది పోలీసుల సహకారంతో తొలగించారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

అభివృద్ధి పథంలో ముందుకు సాగుదాం

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : బీఆర్‌ఎస్ పాలనలో నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదు, రానున్న నాలుగేళ్లలో అభివృద్ధి పథంలో మందుకు సాగుదామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నకిరేకల్ మున్సిపాలిటీలోని వ్యవసాయ మార్కెట్, నిమ్మ మార్కెట్ ఆవరణలో అమృత్ 2.0 పథకం కింది రూ.25 కోట్లతో భారీ రక్షిత మంచినీటి పథకం పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ ట్యాంకుల నిర్మాణ పనులు పూర్తయితే నకిరేకల్ పట్టణంలోని ప్రతి ఇంటికి మంచి నీళ్లు అందుతాయన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు ఈ నెల 7వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి రానున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఏఈ గౌతం,కౌన్సిలర్లు కందాల భిక్షంరెడ్డి, గాజుల సుకన్య, రాచకొండ సునీల్, సోమలక్ష్మీ, కవితావీరు, లక్ష్మీ వెంకన్న, అఖిలలక్ష్మీనారాయణ, సునీతరవీందర్, రాములమ్మ సైదులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో..

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నకిరేకల్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ సునీత, ప్రిన్సిపాల్ జి.శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ సుకన్య, సూపర్‌వైజర్‌లు పద్మావతి, సరిత, కళావతి, శారద, భవాని, సిబ్బంది విద్య, రేవతి, అశ్రీత, ఎస్‌జీఓ ప్రతినిధులు ఝాన్సీ, కవిత, ప్రేమ్‌సాగర్, అంగన్‌వాడీ టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : మంచి నీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

నల్లగొండ రూరల్: ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రయాణికుల భద్రతకు సీసీ కెమెరాలు, టీవీలు, మరిన్ని కుర్చీలు, ఉచిత టాయ్‌లెట్లు, తాగునీరు వసతి కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఎం జాన్‌రెడ్డి, డిప్యూటీ ఆర్‌ఎం శివశంకర్, పీఓ వెంకటేశ్వర్లు, శ్యామలాదేవి, డీఎం ప్రసాద్, హుస్సేన్, ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏఆర్‌టీ సెంటర్‌లో ..

నల్లగొండ టౌన్: ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని ఏఆర్‌టీ సెంటర్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డీవీ నరసింహ, మెడికల్ సూపరింటెండెంట్ అరుణకుమారి, ఏఆర్‌టీ సిబ్బంది, బీపీఎం సిబ్బంది ఎన్జీఓలు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

తిప్పర్తి : బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ డి.గీత అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జ్యోతి, ఉపేంద్ర, ఎస్ఓ రాజరాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ జానమ్మ పాల్గొన్నారు.

చండూరు : బాల్య వివాహాలను నిర్మూలించాలని ఐసీడీఎస్ సీడీపీఓ లావణ్యకుమారి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా స్థానిక కేజీబీవీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్ సుజాత, కేజీబీవీ ప్రత్యేక అధికారి మంజుల తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అయ్యే నీటితో ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజాపాల విజయోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని శివన్నగూడలో స్వచ్ఛ నీటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రిడ్ ఏఈ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, లైన్‌మెన్లు స్వామి, పాండు పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్ : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

నల్లగొండ రూరల్, నల్లగొండ టూటౌన్ : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం కొత్తపల్లి వద్ద బైక్ ర్యాలీని వారు ప్రారంభించి మాట్లాడారు. రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, ఆసరా పింఛన్ల పెంపు, ఉద్యోగాల భర్తీ, యువతకు ఉపాధి, వ్యవసాయ రంగానికి సబ్సిడీపై యంత్ర పరికరాలు, కొత్త రేషన్ కార్డులు, ఆడబిడ్డలకు స్కూటీలు, మహిళలకు రూ.2500, రైతు భరోసా ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ధాన్యం కొనుగోలు అంతా అస్తవ్యస్తంగా ఉందన్నారు. అనంతరం బైక్ ర్యాలీ అనంతరాం, గుండ్లపల్లి, దోనకల్, కుదావన్‌పూర్, చెన్నుగూడెం, పాతూరు, నర్సింగ్‌బట్ల గ్రామాల మీదుగా సాగింది. అదేవిధంగా నల్లగొండ పట్టణంలోని ప్రధాన వీధుల్లో బీజేపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్, పోతెపాక సాంబయ్య, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, మిర్యాల వెంకటేశం, అనిల్‌కుమార్, మహేష్‌గౌడ్, ప్రమోద్, వెంకట్, నాగరాజు, రుక్మాగౌడ్, తిరుమలేష్‌గౌడ్, పాల్గొన్నారు.



జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు

ఎంవీఎన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేస్తాం



నల్లగొండ: ఎంవీఎన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నల్లగొండ: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మల్లు వెంకట నరసింహారెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారం ఎంవీఎన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. బండా శ్రీశైలం, సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, గంజి మురళీధర్, ఎండీ సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, కొండ అనురాధ, దండెంపల్లి సత్తయ్య, నలపరాజు సైదులు, మన్యం భిక్షం, ఊట్కూరి నారాయణరెడ్డి , తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, బాణాల పరిపూర్ణచారి, కోట్ల అశోక్‌రెడ్డి, గుండాల నరేష్, మారగోని నగేష్, కందుల అశోక్, పోలె సత్యనారాయణ బొల్లు రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల్) : సీపీఎం నాయకుడు ఎంవీఎన్ వర్ధంతిని గట్టుప్పల్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు వెంకట నరసింహారెడ్డి చిత్రపటానికి సీపీఎం నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కర్నాటి సుధాకర్, బొట్ట శివకుమార్, కర్నాటి వెంకటేశం, సైదులు, మారయ్య, విశ్వనాథం, కర్నాటి యాదయ్య, బుచ్చిరెడ్డి, నల్లవెల్లి భిక్షంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

కేతేపల్లి: రైతులు పంటల సాగులో రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులతో సేద్యం చేయాలని కేతేపల్లి ఏఓ బి.పురుషోత్తం సూచించారు. ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా గురువారం కేతేపల్లిలోని రైతు వేదిక భవనంలో భూసార పరిరక్షణపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఏఈఓలు బాలరాజు, ఉమేష్, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

మునుగోడు: ప్రపంచ నేల దినోత్సవాన్ని గురువారం మండలంలోని పులిపలుపుల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆ గ్రామ క్లస్టర్ ఏఈఓ ఎం.నర్సింహ రైతు వేదిక వద్ద రైతులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి నేల ప్రాముఖ్యత గురించి వివరించడంతోపాటు నేల పరీక్షలు ఎలా చేసుకోవాలో అవగాహన కల్పించారు.

నకిరేకల్ : నేల కలుషితం కాకుండా భవిష్యత్ తరాలకు సుస్థిరమైన, సజీవ వనరుగా అందించడం మన బాధ్యత అని నకిరేకల్ మండల వ్యవసాయ అధికారి ఎండీ జానిమియా అన్నారు. నకిరేకల్ మండలం టేకులగూడెం రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ నేల దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఆయన పాల్గొని రైతులనుద్దేశించి మాట్లాడారు. ఏఈఓ లింగయ్య, రైతులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ప్రపంచ నేల దినోత్సవాన్ని మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ పి.మల్లేష్ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని కోరారు. ఏఈఓ పి.విజయ్‌కుమార్, నాగస్వాతి పాల్గొన్నారు.



నకిరేకల్ : నేల దినోత్సవంలో పాల్గొన్న అధికారులు, రైతులు

జూనియర్ కళాశాల మంజూరు హర్షణీయం

తిప్పర్తి : ప్రభుత్వం తిప్పర్తి మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేయడం హర్షణీయమని తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 7వ తేదీన జిల్లా కేంద్రంలో సీఎం సభకు తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, జాకటి మోషె, రొట్టెల రమేష్, కిన్నెర అంజి, అబ్దుల్ రహీం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

మునుగోడు: రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మునుగోడులో నిర్వహించిన బీజేపీ శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. వాటిని ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజలకు వివరించాలన్నారు. పేదరిక నిర్మూలనకు బీజేపీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, మాదగోని నరేందర్‌గౌడ్, పుల్కరం సైదులు, పగిళ్ల భిక్షం, బండారి యాదయ్య, బొల్గూరి రమేష్, కంభంపాటి నర్సింహ, పర్నె అంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దోనూరి వీరారెడ్డి

యువజన కాంగ్రెస్ కమిటీల నియామకం

చిట్యాల: యువజన కాంగ్రెస్ చిట్యాల మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షుడిగా వట్టిమర్తి కి చెందిన దామనూరి పృథ్వీ, ఉపాధ్యక్షులుగా తాళ్లవెల్లెంల గ్రామానికి చెందిన పామనుగుళ్ల శివకుమార్, జనరల్ సెక్రటరీగా చిట్యాల పట్టణానికి చెందిన రామిడి శ్రవణ్‌రెడ్డిలు ఎన్నికయ్యారని పేర్కొన్నారు.

మండల అధ్యక్షుడిగా అల్వాల్‌రెడ్డి

మర్రిగూడ : యూత్ కాంగ్రెస్ మర్రిగూడ మండల అధ్యక్షుడిగా రాజాపేటతండాకు చెందిన కొడాల అల్వాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా మేటిచందాపురం గ్రామపంచాయతీకి చెందిన మేతరి సైదులు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

జనరల్ సెక్రటరీగా గౌని నరేష్

కనగల్ : యూత్ కాంగ్రెస్‌కనగల్ మండల జనరల్ సెక్రటరీగా జి యడవల్లి గ్రామానికి చెందిన గౌని నరేష్ ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు నరేష్ ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా తిరుగుడు రవి

నార్కట్‌పల్లి : యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నార్కట్‌పల్లి మండలంలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన తిరుగుడు రవియాదవ్ ఎన్నికయ్యారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బి వెల్లంల గ్రామానికి చెందిన సొమ్మనబోయిన లక్ష్మణ్, మండల అధ్యక్షుడిగా నక్కలపల్లి గ్రామానికి చెందిన జిల్లా పృథ్వీరాజ్ , మండల ఉపాధ్యక్షుడిగా ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేడి నవీన్ ఎన్నికయ్యారు.

అవాస్తవాలు ప్రచారం చేయొద్దు



హెల్త్ క్యాంపులో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

● శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: జర్నలిస్టులు సంచలనాల కోసం అవాస్తవాలు ప్రచారం చేయొద్దని, నిజాన్ని నిక్కచ్చిగా ప్రజలకు అందించి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యన వారధిగా నిలవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ప్రెస్ క్లబ్ నల్లగొండ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని టీఎన్‌జీఓస్ భవన్‌లో గురువారం యశోదా హాస్పిటల్స్ మలక్‌పేట వారి సౌజన్యంతో నిర్వహించిన జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంపును మండలి చైర్మన్ ప్రారంభించి మాట్లాడారు. కార్తీక వనభోజనాలు, హెల్త్ క్యాంపు వంటివి జర్నలిస్టులకు ఎంతో అవసరమన్నారు. ఈ హెల్త్ క్యాంపులో జర్నలిస్టులతోపాటు వారి కుటుంబ సభ్యులు 200 మంది వరకు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం యశోదా ఆస్పత్రి సీనియర్ వైద్యులు డాక్టర్ ప్రఫుల్ కిల్లార్, డాక్టర్ వంగాల శిల్పారెడ్డి, డాక్టర్ చేతన్ వీరమనేని, డాక్టర్ రాఘవేందర్‌గౌడ్, డాక్టర్ కమల్ తేజ్, డాక్టర్ వినీత, ఇతర సిబ్బందిని ప్రెస్ క్లబ్ బాధ్యులు శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఝెరెడ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, గౌరవ సలహాదారుడు చింతకింది గణేష్, సీనియర్ జర్నలిస్టులు, సత్యనారాయణ, ఫణీంద్ర, కట్ట సుధాకర్, అశ్వాక్ అహ్మద్, జూలకంటి అశోక్‌రెడ్డి, మంజుల, ఉయ్యాల లింగయ్యగౌడ్, జిల్లా యాదయ్య, మదనాచారి, సోమ చంద్రశేఖర్, మీసాల శ్రీనివాస్, కంది భజరంగ్‌ప్రసాద్, భాస్కర్, విజయభాస్కర్, రవీందర్‌రెడ్డి, ప్రేమ్, రాంప్రసాద్, సత్యం, యాదగిరి, చాంద్, శ్రీధర్, అంజయ్య, కంది శ్రీను, భవానీ ప్రసాద్, కత్తుల హరి, ఖలీం తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న జర్నలిస్టులు

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుల ఎన్నిక

చిట్యాల: మండలానికి చెందిన పలువురు సీపీఎం నాయకులు మిర్యాలగూడలో జరిగిన ఆ పార్టీ మహాసభలో జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీ చెందిన జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మల్లం మహేష్ జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

కట్టంగూర్: ఇస్మాయిల్‌పల్లి గ్రామానికి చెందిన పెంజర్ల సైదులు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా మూడోసారి ఎన్నికయ్యారు. మిర్యాలగూడలో మూడు రోజులపాటు జరిగిన సీపీఎం జిల్లా 21వ మహాసభల్లో భాగంగా బుధవారం రాత్రి జరిగిన సమావేశంలో సైదులును ఎన్నుకున్నారు.

కేతేపల్లి: మండలంలోని ఇనుపాముల ఆవాస గ్రామం రాయపురంకు చెందిన బొజ్జ చినవెంకులు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన సీపీఎం 21వ జిల్లా మహాసభల్లో చినవెంకులును ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యుడిగా చినవెంకులు వరుసగా మూడోసారి ఎన్నిక కావడం గమనార్హం.

మూడు ఉద్యోగాలు సాధించిన రేణుకాదేవి



నకిరేకల్ : పట్టణానికి చెందిన ఉడుత రేణుకాదేవి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. మున్సిపాలిటీలోని వాసవి నగర్‌లో నివాసం ఉంటున్న చిగుళ్ల శ్రీనివాస్‌యాదవ్ భార్య ఉడుత రేణకాదేవి గతంలో గురుకుల పీజీటీ హిందీ, టీజీటీ హిందీ రెండు ఉద్యోగాలకు ఎంపికై౦ది. తాజాగా టీజీపీఎస్సీ ప్రకటించిన ఫలితాల్లో జూనియర్ లెక్చరర్(గెజిటెడ్) ఉద్యోగం సాధించింది.

ఆదర్శ పాఠశాలను సందర్శించిన డీఈఓ

సాక్షి ఎఫెక్ట్..

తిప్పర్తి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. ఈ విషయమై గురువారం సాక్షి దినపత్రికలో ఆదర్శ పాఠశాలలో అన్నీ సమస్యలే అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన డీఈఓ భిక్షపతి గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కస్తూరిబా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో జిల్లా పరిషత్ నిధులతో ఆదర్శ పాఠశాల ఆవరణలో శిథిల భవనాలను తొలగిస్తామని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ, ఎస్ఓ రాజరాజేశ్వరీ తదితరులు ఉన్నారు. సాక్షి దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన సిలార్‌మియాగూడెం మాజీ సర్పంచ్ యర్రమాద కవిత నరేందర్‌రెడ్డి ఆదర్శ పాఠశాల ఆవరణలో కొన్ని శిథిలాలను ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో తొలగించారు.

వార్షిక బ్రహ్మోత్సవాలు

రామగిరి(నల్లగొండ): పాతబస్తీ భక్తాంజనేయ సంతోషిమాత ఆలయంలో మూడో వార్షికోత్సవం సందర్భంగా గురువారం సీతారామచంద్ర స్వామికి, సత్యనారాయణ స్వామికి అభిషేకం, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

నకిరేకల్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల్లో ప్రతిభావంతులను ప్రోత్సహించడానికి ప్రతి ఏటా స్వర్ణ పతకం అందించేందుకు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు రూ.1.25 లక్షలు విరాళాన్ని ఇచ్చారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య గురువారం తెలిపారు. శాలిగౌరారం మండలం వంగమర్తి గ్రామానికి చెందిన బెల్లి నాగరాజు విదేశాల్లో సాఫ్ట్‌వేర్ రంగంలో ఇంజనీర్‌గా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. డిగ్రీ కళాశాలలో తన తల్లిదండ్రులు బెల్లి లింగమ్మ-గంగయ్య పేరు మీద గోల్డ్ మెడల్ ఇచ్చేందుకు విరాళం అందజేశారన్నారు. విరాళాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి వచ్చిన వడ్డీతో ప్రతి ఏటా డిగ్రీ కళాశాలలో టాపర్‌కు గోల్డ్ మెడల్ బహూకరిస్తామన్నారు.

హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

నల్లగొండ టౌన్: ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక టీఎన్జీఓ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ వేణుగోపాలాచార్యులు అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పసుపులేటి నాగేశ్వరరావు, కార్యదర్శిగా ఎం.వెంకట్, కోశాధికారిగా భవిరిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడిగా పసుపులేటి మధుసూదనరావు, ఉపాధ్యక్షులుగా శ్రీరాములు, వీరస్వామి, భీమిరెడ్డి, మట్టారెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఉపేందర్, వీరమణి, నర్సయ్య, రాష్ట్ర ప్రతినిధిగా ధర్మారి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా సుమతి, కేశవులు, నరసింహ, రామారావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.